

మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మొద్దు**

**గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్ కృషి**

**పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**రూ.3.4కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన**

దామెర, అక్టోబర్ 2: రాష్ట్రాన్ని సాధించుకున్నాక సీఎం కేసీఆర్ అనతికాలంలోనే మిషన్‌భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ శుద్ధిచేసిన గోదావరి జలాలు, గ్రామాలకు 24గంటల కరెంటు ఇస్తూ అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సింగరాజుపల్లిలో రూ.3.4కోట్లతో గ్రామం నుంచి హరిచంద్రనాయక్ తండా వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్స్, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. అధిక నిధులను తీసుకువచ్చి ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని చెప్పారు. ఏండ్లుగా ఎదురుచూస్తున్న సింగరాజుపల్లి నుంచి హరిచంద్రనాయక్ తండా వరకు రూ.3.4కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల రైతులు, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అభివృద్ధి గురించి ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ ఎన్నికలు సమీపిస్తుంటే ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. గ్రామాలకు వచ్చే ఆ పార్టీల నాయకులను ప్రజలు తరమికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాలను అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. దళితబంధు అర్హులైన ప్రతి ఒక్కరికీ వస్తుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మ గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేశారు. ఎంపీపీ కాగితాల శంకర్, జడ్పీటీసీ కల్పన, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచ్‌లు రజిత, పున్నం రజితసంపత్, కుక్క శ్రావణ్య అనిల్, ఎంపీటీసీలు పోలం కృపాకర్‌రెడ్డి, సంగనబోయిన మౌనికా కిరణ్, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీడీవో కాసర్ల రవీందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గండు రామకృష్ణ, ఉపసర్పంచ్ బాబు, గోల్కొండ సాంబయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ తోట బాబురావు, గ్రామ అధ్యక్షులు ఉప్పుల శివ, బొనగాని రాజు, కొసనం సత్యం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దాడి మల్లయ్య, దామెరుప్పుల శంకర్, ఎస్ఈ శంకరయ్య, డీఈ లింగారెడ్డి పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారం

- చెక్కులు తీసుకుని రోడ్డెక్కిన కాంగ్రెస్ నాయకులపై విచారణ చేపడుతా
- చివరి ఆయకట్టుకు నీరందించని పాపం కాంగ్రెస్‌దే..
- త్వరలో పాకాల వాగుపై రూ.7కోట్లతో బ్రిడ్జి నిర్మాణం
- నర్సంపేట నియోజకవర్గ రైతులకు పరిహారం చెక్కుల అందజేత

నర్సంపేట రూరల్/నల్లబెల్లి, అక్టోబర్ 2: ప్రతిపక్షాలకు జెండాలు తప్ప.. ఎజెండాలు లేవని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాజుపేట రైతు వేదికలో క్లస్టర్ పరిధిలోని ముత్తోజిపేట, ఇటుకాలపల్లి, ఆకులతండా, రాజుపేట, ముత్యాలమ్మ తండా, ఏనుగల్‌తండా, ఇప్పల్‌తండాలకు చెందిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పంట నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే పెద్ది పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపరిహారం చెక్కులు పార్టీలకు అతీతంగా రైతులకు అందజేస్తుంటే విపక్షాల వారు రోడ్లపైకి చేరి ఆందోళనలు చేయడం సిగ్గు చేటన్నారు. రైతు గతంలో కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రతి పక్షాలు రాద్ధాంతం సృష్టిస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కోసం రూ.75కోట్లు మంజూరు కాగా, అందులో 50శాతం సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందులో పంట నష్టపరిహారం అందని రైతులకు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.51కోట్ల పరిహార సాయం మంజూరైతే, ఒక్క నర్సంపేట నియోజకవర్గానికే రూ.42కోట్లు అందిందని, 90శాతం నిధులను నియోజకవర్గ రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ వెంట ప్రజలు ఉండాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు కళ్లముందు కనిపిస్తున్నాయని చెప్పారు. నర్సంపేట ఏడీఏ తోట శ్రీనివాసరావు, ఏవో కృష్ణకుమార్, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ జుర్రు రాజు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, ఏఈవోలు మెండు అశోక్, భరత్, నవీన్ ఉన్నారు.

### రాంపూర్ రైతు వేదికలో..

సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన పంట నష్టపరిహారం చెక్కులను సోమవారం మండలంలోని రాంపూర్ రైతువేదికలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, స్పందించిన సీఎం కేసీఆర్ నియోజ కవవర్గంలో పర్యటించి పంట నష్టాన్ని చూసి చెలించారని, దీంతో నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు పరిహారం అందిస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 35,080 మంది రైతులకు 40వేల ఎకరాల్లో పంట దెబ్బతినగా నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.42కోట్లు విడుదల చేసిందని తెలిపారు. అందులో మండలంలోని 1,619 మంది రైతులకు చెందిన 1,751 ఎకరాలకు మొదటి విడుతగా రూ.5.25కోట్లు పరిహారం మంజూరైందని వివరించారు. ఇది రాజకీయాలకతీతంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఇస్తున్నట్లు తెలిపారు. దీన్ని విస్మరించిన కాంగ్రెస్ నాయకులు పరిహారం తీసుకుంటూనే బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తుండడం క్షమించేది లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో జరుగుతున్న అభివృద్ధితో బీఆర్‌ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ జీర్ణించుకోలేక కాంగ్రెస్ చిల్లర రాజకీయాలకు దిగడం సిగ్గు చేటన్నారు. మెడికల్ కళాశాల, మండలంలోని కన్నారావుపేటలో హార్టికల్చర్ రీసెర్స్ సెంటర్ మంజూరు, అన్ని గ్రామాల్లో సీసీ, తార్ రోడ్లు, గోదావరి జలాలు తరలించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మరోసారి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్ చింతపట్ల సురేశ్‌రావు, ఏడీఏ శ్రీనివాస్‌రావు, ఏవో పరమేశ్వర్, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తక్కల్లపెల్లి మోహన్‌రావు, సర్పంచ్‌లు లావుడ్యా తిరుపతి, రాజు, గోనె శ్రీదేవి, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, గందె శ్రీనివాస్, ఆర్‌ఎస్‌ఎస్ మండల కన్వీనర్ గోనెల పద్మ, క్లస్టర్ ఇన్‌చార్జిలు ఇంగ్లి శివాజీ, మాలోత్ ప్రతాప్ సింగ్, మీడియా ఇన్‌చార్జి గుమ్మడి వేణు పాల్గొన్నారు.

## బాధిత రైతులందరికీ న్యాయం చేస్తా : పెద్ది

ఖానాపురం: పంట నష్టపరిహారం చెక్కులు అందని రైతులకు సబ్సిడీ యంత్ర పరికరాల్లో ప్రాధాన్యం కల్పించనున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో పంటలు నష్టపోయిన 901మంది రైతులకు రూ.80.70లక్షల విలువైన చెక్కులను సోమవారం ధర్మరావుపేట రైతువేదికలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటనష్ట పరిహారం చెక్కులు వచ్చిన వారిలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారని, అదేవిధంగా రానివారిలో బీఆర్‌ఎస్ కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారని తెలిపారు. సాంకేతిక కారణాలతో కొందరికి నష్టపరిహారం అందలేదని, వారికి న్యాయం చేస్తానని చెప్పారు. కానీ కాంగ్రెస్ నాయకులు పంటనష్ట పరిహారం మంజూరైనప్పటికీ కావాలని ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని రోడ్డెక్కుతున్నారని, వారు ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. పరిహారం అంది రోడ్డెక్కుతున్న రైతులపై విచారణ చేపడతామని హెచ్చరించారు. పంటనష్ట పరిహారం అందని రైతులకు రూ.10 వేలకు రూ.20 వేల లాభం చేకూరేలా సబ్సిడీ యంత్ర పరికరాలు అందిస్తామని చెప్పారు. చెక్కులు రాని రైతులకు వారం రోజుల్లో వీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ధర్మరావుపేట పంట భూములు పాకాల చివరి ఆయకట్టులో ఉన్నాయని, గతంలో కాంగ్రెస్ నాయకులు కాల్వల లైనింగ్ పేరుతో రూ.కోట్లు మింగి కాల్వలను నిరూపయోగంగా మార్చారని, దీంతో ఏటా చివరి ఆయకట్టు ఎండిపోతోందని పేర్కొన్నారు. ఈ పాపం కాంగ్రెస్ పాలకులదేన చెప్పానిరు. తనను మరోసారి గెలిపిస్తే పాకాల పంటకాలువలను పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తానని హామీ ఇచ్చారు. పాకాల ఆయకట్టులో ఇప్పటికే రెండు పంటలకు నీళ్లిస్తున్నామని, రాబోయే రోజుల్లో 3 పంటలకు నీళ్లిచ్చి తీరుతామన్నారు. ధరర్మారావుపేట చుట్టూ అన్నిగ్రామాలకు, తండాలకు బీటీ కనెక్టివిటీ చేసానన్నారు. త్వరలోనే పాకాలవాగుపై రూ.7కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతానన్నారు. దీంతో చెన్నారావుపేటకు ధర్మారావుపేటకు రవాణా సౌకర్యం మెరుగవుతుందని, భూములకు రేట్లు పెరుగుతాయన్నారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఏడీఏ తోట శ్రీనివాసరావు, ఏఓ శ్రీనివాస, సర్పంచ్ వెన్ను శ్రుతి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య పాల్గొన్నారు.



రాంపూర్‌లో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది

# మైదం రాజుకు స్వచ్ఛభారత్ పురస్కార్

కరీమాబాద్, అక్టోబర్ 2: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పురస్కార్ అందుకున్నట్లు నగరంలోని ఏకశిలానగర్‌కు చెందిన డాక్టర్ మైదం రాజు తెలిపారు. తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు వచ్చిందని, లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు చెప్పారు.






భూమి పత్రాలను కార్యదర్శికి అందజేస్తున్న సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ

# జీపీ భవన నిర్మాణానికి భూమి విరాళం

నర్సంపేట రూరల్, అక్టోబర్ 2: మండలంలోని గుంటూర్‌పల్లిలో సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 2.10గుంటల భూమిని దానం చేశారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ భూమికి సంబంధించి అన్ని కాగితాలు, అగ్రిమెంట్ పేపర్లను పలువురు వార్డు సభ్యుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి కందుల అజయ్ కుమార్‌కు అందించారు. ఈమేరకు సర్పంచ్‌ను గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు అభినందించారు. వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు బానోత్ రవీందర్, బండారుపల్లి దేశింగరావు, ఆరెకట్ల నర్సింహారావు, వేజెండ్ల శరత్, సాంబరాజ్యం, గోవిందమ్మ ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే మైనార్టీలకు గుర్తింపు



36వ డివిజన్ మైనారిటీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్

**గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్**

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 2: బీఆర్‌ఎస్ పాలనలోనే మైనార్టీలకు తగిన గుర్తింపు లభించిందని గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ అన్నారు. సోమవారం 36వ డివిజన్‌లోని మైనార్టీ కాలనీలను ఆమె సందర్శించారు. డివిజన్‌లో మైనారిటీ కాలనీల్లో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించామని, వాటి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వేల్పుగొండ యాకయ్య, మర్రి శ్రీనివాస్, చాంద్‌పాషా, షరీపుద్దీన్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీమతి సుద్దపల్లి హిమశైలజ W/o ఉపేందర్‌రెడ్డి R/o హన్మకొండ గారలు దిగువ షెడ్యూలు ఆస్తిని Gift Deed Doc.No. 6169/1999 ద్వారా దివి. 31-12-1999 SRO Warangal RO ద్వారా పొంది ఉన్నారు. ఇట్టి ఆస్తికి సంబంధించిన Original Regd. Gift Deed Doc.No. 6169/1999 ఎక్కడో పోయినదని KU Police, Hanamkonda వద్ద నుండి 31-8-2023 నాడు Miss/Lost Certificate పొంది ఉన్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నచో 7 రోజులలో తెలుపగలరు. తదుపరి వచ్చే అభ్యంతరములు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY**

All the house with open place Muncipal No. 2-6-1126/2 to extent of 272 Sq.yds in Sy.No. 228, 248 & 249 situated at Gokulnagar, KLN Reddy Colony, Hanamkonda and Bounded as follows, East: Plot of Donor, West: Plot of Donor, North: Plot of Donor, South: 30' fts Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావత్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు Piramel Capital & Housing Finance Ltd., Warangal Branch గారి వద్దకు Pasunuthi Sammaiah, S/o. Rajaram, R/o. Hasanparthy గారు Schedule Property Mortgage Loan కొరకై దరఖాస్తు చేసుకొని ఉన్నారు. లోగడ ఇట్టి స్థిరాస్థిని Terracatt Handloom Weavers Co.Operative Production & Sales Society Ltd., నుండి గడ్డం లలిత, భర్త: ఉప్పలయ్య గారు పొంది ఉన్నారు, మరియు శ్రీమతి గడ్డం లలిత, భర్త: ఉప్పలయ్య గారు శ్రీ పసునూటి సమ్మయ్య, S/o. Rajaram గారికి రిజిష్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ ద్వారా అమ్మినారు. కావున ఇట్టి స్థిరాస్తిపై ఎవరికైననూ అభ్యంతరములు, ఆక్షేపణలు, Mortgage లు ఉన్నచో 7 రోజులలో క్రింద చూపిన అడ్రసుకు లిఖిత పూర్వకముగా తెలుపగలరు. తదుపరి అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూలు: All that RCC Ground Floor Residential Building G.P. H.No. 10-50, Corresponding to its new MPI, H.No. 27-10-50 together with an open plot admeasuring 177.77 Sq.Yards (or) 148.63 Sq.Mtrs., Out of Sy.No. 142/B bearing its Plot No. B-12 situated at Padmashali Colony, Hasanparthy, Hanamkonda. as Boundaries East: H.No. 27-10-51 belongs to Amancha Veeraiah, West: Open Land of Others, North: H.No. 27-10-49 belongs to Dasari Venkataiah, South: 20'-0" wide Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS,** ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency,
Balasamudram, HNK, Warangal.
Cell: 9849365117